క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి ఆపన్నహస్తం



మిత్రుడి భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ముదిగుబ్బ: ముదిగుబ్బ హైస్కూల్ 1984–85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఓ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. అనారోగ్యంతో ఆ బ్యాచ్‌లో చదువుకున్న డ్రైవర్ చంద్ర మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ మిత్రులు భూపాలం ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం చందాలు వేసుకుని రూ.36,500 సేకరించారు. ఈ మొత్తాన్ని మృతుడి భార్య అలివేలమ్మకు అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్, రాగి నాయుడు, నారాయణస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం



వివాహ వేదికపై ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి, ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులు

కదిరి: స్థానిక వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు సాదత్ అలీఖాన్ కుమార్తె ముతహర్ ఖానమ్ వివాహం రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ హోటల్స్ యజమాని మహమ్మద్ బాసిత్ కుమారుడు మహమ్మద్ షోయబ్‌తో జరిగింది. గురువారం స్థానిక పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానమ్, రాయచోటి, కదిరి ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, డా.పీవీ సిద్దారెడ్డి, ఏపీపీఎస్సీ మెంబర్ డా.జీవీ సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, మాజీ ఎంపీ కర్నల్ నిజాముద్దీన్, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి తదిరులు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వెంకటేశ్వర రావుకు లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వర రావు

పుట్టపర్తి అర్బన్: గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద కొరియన్ సిటీ టౌన్‌షిప్ నిర్మించిన మగులూరి వెంకటేశ్వరరావు రియల్ ఎస్టేట్ విభాగంలో లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. గురువారం దుబాయ్‌లో జరిగిన ఐకాన్ అవార్డ్స్–2023 ప్రదానోత్సవంలో దుబాయ్ లేబర్ మినిష్టర్ షేక్ మసూద్, సంక్షేమ శాఖ మంత్రి అబ్దుల అల్‌షాహి, దుబాయ్ ఎక్స్‌పో మేనేజింగ్ డైరెక్టర్ రుబీన చేతులమీదుగా మగులూరి వెంకటేశ్వరరావు అవార్డు స్వీకరించారు. కార్యక్రమంలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈఓ రమణ స్వామి నాయుడు, ఎంపీఐసీఏ సీఈఓ మర్రిశెట్టి మురళీ మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



వి.పవన్

ధర్మవరం రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గొట్లూరు విద్యార్థి వి.పవన్ ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్, పీడీ రఘునాథరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా అండర్–17 విభాగంలో విద్యార్థి ఎంపికయ్యాడని పేర్కొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

బత్తలపల్లి: బత్తలపల్లి కూడలిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అందరూ సహకరించాలని ట్రైనీ డీఎస్పీ ఏబీ పృథ్వీతేజ సూచించారు. గురువారం ఎస్‌ఐ పి.శ్రీనివాసులుతో కలిసి కూడలిలో వ్యాపారాలు నిర్వహించుకునే దుకాణాదారులకు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డుపైన ఉన్న మార్కులోపు వాహనాలు, ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసేలా వాహనదారులకు సూచించాలన్నారు. లేనిపక్షంలో జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పుట్టపర్తిరూరల్: పట్టణంలో శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకూ ప్రశాంతి–2 ఫీడర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణమ్మ తెలిపారు. ఎనుములపల్లి, గణేష్ సర్కిల్, సమాధిరోడ్డు, పెద్దబజార్, కుమ్మరపేట, ఆర్.వి.జె.కల్యాణ మండపం, గ్రౌండ్, కర్ణాటక నాగేపల్లి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రాభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గొడ్డువెలగలలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలకు సైతం ముఖ్యమంత్రి సహకారంతో రోడ్లు నిర్మించుకున్నామన్నారు. గతంలో సరైన రహదారులు లేక ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్న ఇబ్బందులు పడేవారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్.. సంక్షేమంతో పాటు అన్ని గ్రామాలకు తారు రోడ్లు వేయించారన్నారు. అంతేకాక అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రికి మీ దీవెనలు ఎల్లావేళలా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బుక్యా రవీంద్రనాయక్, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మండల ఆర్బీకే చైర్మన్ శంకర్ నాయుడు, స్థానిక నాయకులు ప్రతాపరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాసులు నాయక్, అంగడి మల్లేష్, దామోదర్, గోవిందరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, తుమ్మలబైలు సర్పంచ్ ఆంజనేయుడు, సొసైటీ డైరెక్టర్ రాజన్న, అమానుల్లా పాల్గొన్నారు.

కదిరి టౌన్: మండల పరిధిలోని బూరుగుపల్లి సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వారికి చేకూరిన లబ్ధిని వివరించాలన్నారు. జగన్‌కు ప్రజలు మళ్లీ పట్టం కట్టేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లింగాల మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, అంజి పాల్గొన్నారు.



గాండ్లపెంట మండలం గొడ్డువెలగల సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

నల్లమాడ: నల్లమాడ-2 సచివాలయంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ మాట్లాడుతూ.. సీఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో నాలుగేన్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, మండల పార్టీ పరిశీలకులు బీఆర్ కేశప్ప, నాగమల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పారకల రమణ, పార్టీ మాజీ మండల కన్వీనర్ పారకల రామాంజనేయులు, పెమనకుంటపల్లి తాండా సర్పంచ్ ఆనంద్‌నాయక్, యూత్ విభాగం మండల అధ్యక్షుడు కోనపల్లి నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్ డీసీ తిరుపాల్‌రెడ్డి, నాయకులు గోవిందరెడ్డి, షంషీర్, అంజి, వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

ఓడీచెరువు: సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటి ముంగిటికి చేరాలంటే జగనన్నే సీఎం కావాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతమాని పల్లి సచివాలయంలో వివిధ పథకాల ద్వారా రూ.34.87 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ భాను, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, డీలర్ల సంఘం



కనగానపల్లిలో ఇంటింటా ప్రచారం

జిల్లా అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, సర్పంచు వెంకటరమణమ్మ, ఎంపీటీసీ నాగమణి పాల్గొన్నారు.

కొత్తచెరువు: కొత్తచెరువులోని 1వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డప్పరెడ్డి, నాగరాజు, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు షాజహాన్, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సోమశేఖర్ రెడ్డి, వాల్మీకి శంకర్, అశోక్, కృష్ణమూర్తి, భాస్కర్, ప్రభావతి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: పట్టణంలోని 4వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ జయరామిరెడ్డి, కౌన్సిలర్లు మాసపల్లి సాయి, జేసీబీ రమణ, 38వ వార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా, పెద్దన్న పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. గురువారం మండల కేంద్రం కనగానపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రభుత్వ పథకాలపై వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు నాగముని, పాపన్న, నల్లప్ప, సర్పంచ్ రామకృష్ణ, యూత్ కన్వీనర్ అంకె అశోక్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రాచువారిపల్లిలో రూ.20.75 కోట్ల లబ్ధి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం రాచువారిపల్లి సచివాలయ పరిధిలోని కొట్లపల్లిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం రాచువారిపల్లి సచివాయం పరిధిలోని లబ్ధిదారులకు డీబీటీ నాన్ డీబీటీ ద్వారా రూ.20.75 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. సీఎం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.15,37,84,693 జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి స్థలాలు, జగనన్న విద్యా కానుక, జగనన్న తోడు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, కంటి వెలుగు, ఇంటింటికీ రేషన్ ద్వారా రూ.5,37,50,473 లబ్ధి చేకూర్చారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరసారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జున, సర్పంచ్ కుళ్లాయిరెడ్డి, నాయకులు శేషాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నల్లమాడ-2 సచివాలయం వద్ద..



పుట్టపర్తి మండలం కొట్లపల్లి గ్రామంలో..



ఓడీచెరువు మండలం చింతమాని పల్లిలో..



ధర్మవరం పట్టణంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో రావులచెరువు, తిప్పేపల్లి గ్రామాల ప్రజలతో సమావేశమయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా? లేదా అని ఆరా తీశారు. ఇంకా ఎవరికైనా టెక్నికల్ సమస్యలతో సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే అలాంటి వారు తన దృష్టికి లేదా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కారం కావని ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏ సమస్య వచ్చిన తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పలువురు తెలిపిన చిన్న చిన్న సమస్యలను అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రవీంద్రారెడ్డి, పాల్గొన్నారు.

వడ్డెర్లను కించపరిచేలా మాట్లాడితే ఉపేక్షించం

- వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారెప్ప

పుట్టపర్తి టౌన్: వడ్డెర్లను కించపరిచేలా మాట్లాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారెప్ప గురువారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పుట్టపర్తిలో జరిగిన టీడీపీ బీసీ సమ్మేళనంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి వడ్డెర్లు డబ్బులకు అమ్ముడుపోతారంటూ మాట్లాడటం బాధాకరమన్నారు. గతంలో నల్లచెరువు నుంచి జెడ్పీటీసీగా వడ్డెర సంఘం నాయకుడు రాఘవయ్యకు అవకాశం కల్పిస్తే అమ్ముడుపోయడని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వడ్డెర కులస్తులు తప్పా ఏ కులస్తులు అమ్ముడు పోలేదా అని ప్రశ్నించారు. రెండు సార్లు ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా వడ్డెర ఓట్లతో గెలుపొంది వడ్డెర్లను కించపరిచేలా మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వడ్డెర్లకు అన్ని విధాల అండగా ఉన్న పార్టీలకు మద్దతు ఇవ్వాలని వడ్డెర్లకు సూచించారు. ఈ విషయంలో వడ్డెర్లను చైతన్య పరుస్తామన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ నాలుగున్నరేళ్లలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 8వ వార్డులో (గుడ్ మార్నింగ్) గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కాలనీలోని పలువురు మహిళలు డ్రైనేజీలు ఏర్పాటు చేయించాలని కోరారు. నివాసాలు ఉన్న వైపు మొదట డ్రైనేజీలను ఏర్పాటు చేయించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో రహదారులు, డ్రైనేజీలను ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని పక్క రాష్ట్రాల వారు కూడా అక్కడ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా నెరవేర్చడం జరిగిందన్నారు. అదే గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోను సైతం వెబ్‌సైట్ నుంచి తొలగించారని మండిపడ్డారు. మళ్లీ ఇప్పుడు జనసేన, టీడీపీ కలిసి మేనిఫెస్టో తయారు చేస్తున్నామంటూ ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఇలాంటి మోసాలను ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. మేలు చేసి ఉంటేనే తనకు ఓటు వేయాలని చెప్పుకొంటున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. జనవరిలో కొత్త ఫించన్లను ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. అందులో భాగంగా వృద్ధాప్య పించన్లు, చేనేత పించన్లను, వితంతు పించన్లు, దివ్యాంగుల ఫించన్లను నవంబర్ నెలఖారులోపు అప్‌లోడ్ చేయాలన్నారు. జనవరి నెలలో రూ.3 వేల ఫించన్‌ను ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. పింఛన్లు రాని వారంటు ఎవరూ ఉండకూడదన్నారు. ఇంటి పట్టాలు తీసుకొన్న వారు త్వరితగతిన ఇళ్లను నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎక్కడ కూడా దొంగ ఓట్లు అనేవి ఉండకూడదన్నారు. ఇంటింటికీ తిరిగి జాబితాను సరిచూసుకోవాలన్నారు. ఎక్కడైన దొంగ ఓట్లు ఉన్నట్లు తేలితే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని సచివాలయ ఉద్యోగులను హెచ్చరించారు. కార్యక్రమంలో కమిషనర్ బండి శేషన్న, డీఈ వీరేశ్, వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య ఆచారి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాచర్ల అంజి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, శాంసన్ పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

మారుమూల గ్రామాలకూ రోడ్డు సౌకర్యం

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో గ్రామీణ రహదారుల రూపురేఖలు మారిపోయాయని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీలో నిర్మించిన తారురోడ్డును నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ధనియానిచెరువు పంచాయతీ సోమరాజుకుంట, వెస్ట్‌నడింపల్లి పంచాయతీ తాటిమానుగుంత మీదుగా గౌకనపేట ఆర్కే రోడ్డు వరకూ సుమారు 5.6 కి.మీ మేర రూ.3.36 కోట్ల ఏపీఆర్ఆర్‌పీ నిధులతో తారు రోడ్డు వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్దాల తరబడి రహదారి సౌకర్యం లేని సుమారు 135 గ్రామాలకు పైగా రహదారి సౌకర్యం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని వెల్లడించారు. కదిరి నుంచి తాటిమానుగుంత వరకు వయా ధనియానిచెరువు, సోమరాజుకుంట మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే కదిరి డిపో మేనేజరుతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.



నాయకులతో కలిసి తారురోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఇచ్చిన మాటకు కట్టుబడి రహదారి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ దిల్షాద్, మాజీమార్కెట్‌యార్డ్ చైర్మెన్ రాఘవయ్య, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, గ్రామ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్లు బయారెడ్డి, కృష్ణారెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, నాయకులు అల్లాబక్షు, గోవిందునాయక్, వెంకటరామిరెడ్డి, హనుమంతురెడ్డి, పీఆర్‌పీఏయూ ఏఈఈ రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని గొడ్డువెలగల పంచాయతీ దాసరివాండ్లపల్లిలో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంటు రోడ్డు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కోటి రాముడు

బత్తలపల్లి: మండలంలోని బీసీ వర్గాల నేత మాజీ సర్పంచ్ కోటి రాముడు పేదల పక్షపాతి అని పలువురు కొనియాడారు. గురువారం బత్తలపల్లిలోని కోటి రాముడి స్మృతివనంలో పదకొండవ వర్ధంతి నిర్వహించారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు మాట్లాడుతూ.. కోటి రాముడు బత్తలపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఉన్నత చదువులు చదివించేందుకు అందుబాటులో కళాశాలలను ఏర్పాటు చేసి అందులో నిరుపేదలకు ఉచితంగా విద్యను అందిస్తున్నారన్నారు. అంతకుముందు కోటి రాముడు భార్య యల్లమ్మ, కుటుంబ సభ్యులు సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, ఎంపీటీసీ సభ్యుడు కోటి నరేష్‌కుమార్, ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్, ఎస్‌కేజీఎం ట్రేడర్స్ నిర్వహకులు కోటి సురేష్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార



కోటి రాముడు సమాధికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, సర్పంచులు కమతం వరలక్ష్మి, అక్కిం కాశమ్మ, కో–ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, బండి వీరనారప్ప, పెదయ్య, కప్పల పెద్దప్ప, బిల్లే సూరీ, యోగానందాచారి, ముసలప్ప, దాసరి సూరీ, పీసీరేవు చంద్ర, షేక్షావలి, సానే కుమార్‌రెడ్డి, కుమ్మర శ్రీరాములు, నరసింహులు, పరశురాం బాబు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



ముస్కాన్

కదిరి టౌన్: సత్యసాయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గత నెల రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు జరిగాయి. కదిరి డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ హైస్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కళాశాల విద్యార్థులు దాదాపు 1,560 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో కదిరి బాలికల జూనియర్ కళాశాల్లో చదువుతున్న షేక్ ముస్కాన్ రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ ఎస్ఎస్ ప్రశాంతి, సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర స్థాయి గ్రామ సేవా ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 21న పుట్టపర్తిలో జరిగే సత్యసాయి జయంతి ఉత్సవాల్లో ఈమె ఈ మెడల్ అందుకోనున్నారు.

అమడగూరు ఉప సర్పంచ్‌గా మంజుల

అమడగూరు: అమడగూరు పంచాయతీ ఉప సర్పంచ్‌గా అక్కమ్మగారి మంజులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సచివాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. కాగా గతంలో ఉప సర్పంచ్‌గా ఉన్న నవీన్ రాజీనామా చేయడంతో మంజుళకు అవకాశం దక్కింది. తనమీద నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మండల నాయకులకు మంజుల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ సూర్యానారాయణరెడ్డి, నాయకుడు శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి ఉప సర్పంచ్‌గా టి.రెడ్డిశేఖర్


కదిరి టౌన్: కదిరి బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎన్నికల అధికారి డి.అంజినప్ప ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నికకు



ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మంజుల

సమావేశం నిర్వహించారు. 10 మంది వార్డు సభ్యులు టి.రెడ్డిశేఖర్‌ను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నట్లు ఎంపీడీఓ అంజినప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌గా ఎన్నికైన రెడ్డి శేఖర్‌ను సర్పంచ్, వార్డు సభ్యులు సన్మానించారు. అనంతరం సర్పంచ్ షేక్ కుషీద్‌బీ, ఉప సర్పంచ్ రెడ్డిశేఖర్, వార్డు సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉద్యమకారులకు నివాళి



పుట్టపర్తిలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి..


చెన్నేకొత్తపల్లి/గాండ్లపెంట/కొత్తచెరువు/తాడిమర్రి/పుట్టపర్తిటౌన్: ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగాయి. గ్రంథాలయ ఉద్యమకారులైన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

27 నుంచి కుల గణన

నల్లచెరువు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బందికి కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీ నుంచి కులగుణన సర్వే ప్రారంభమవుందన్నారు. ఈ సర్వే వారం రోజుల పాటూ కొనసాగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రయోగాత్మకంగా కుల గణన మొదలుపెట్టాలని ఎంపీడీఓ వరలక్ష్మి పేర్కొన్నారు. నోడల్ ఆఫీసర్‌గా తహసీల్దార్ వ్యవహరిస్తారని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కదిరి టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కదిరి మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. 4 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ యూనిఫాం, కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, వర్కర్ల పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. స్పెషల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్‌వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సీవీ కృష్ణమూర్తి, అధ్యక్షుడు దేవన్న, వైస్ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ ఆర్.ఆంజనేయులు, హెల్త్‌వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.